

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం

శుక్రవారం
26-1-2024
పేజీలు 8


## ముఖ్యమంత్రి పర్యటనకు భారీ ఏర్పాటు

### అధికారులతో కలసి పార్టీ ముఖ్య నేతల పరిశీలన



**విశాఖపట్టణం, జనవరి 25, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 27వ తేదీన జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా అధికారులు పరిశీలించారు. భీమిలి మండలం సంగివలస గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలిని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పోలీసు కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మలతో కలిసి గురువారం సాయంత్రం సందర్శించారు. సభా వేదికను, అక్కడ జరుగుతున్న రైలింగ్ ఏర్పా ట్లను, హెలీప్యాడ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేశారు. పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆయన వెంట పోలీసు కమిషనర్, జీవీఎంసీ కమిషనర్లతో పాటు విశాఖపట్టణం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది మిగతా 2లో

## జనసేన సభ్యత్వం తీసుకున్న కొణతాల



**విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గురువారం మధ్యాహ్నం మంగళగిరిలో జనసేన పార్టీ సభ్యత్వం స్వీకరించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు జనసేనాని పవన్ కళ్యాణ్ సమక్షంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ఉత్తరాంధ్ర రాజకీయాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. కాంగ్రెస్, వైసీపీ పార్టీల ముఖ్య నేతలతో కొణతాలకు సంబంధాలుండడంతో ఆ రెండు పార్టీల తీరుపై చర్చించినట్టు తెలిసింది.

## 27న ఉత్తరాంధ్రలో

### థీం సాంగ్ విడుదల చేసిన వైవీ సుబ్బారెడ్డి

# ఎన్నికల శంఖారావానికి 'సిద్ధం'

**విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్ :**ఐదేళ్ల పాలన నచ్చితేనే ఓటు వేయమని అడిగే సీఎం జగన్ లాంటి వ్యక్తిత్వం ఉన్న నేతలు దేశంలోనే మరెక్కడా లేరని వైయస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం తగరపు వలస వద్ద వేదిక ప్రాంతాన్ని మంత్రి బొత్స సత్యన్నారాయణతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 27న భీమిలిలో జరిగే సభలో ఈ నాలుగున్నరేళ్లల్లో అవినీతికి తావు లేకుండా చేసిన పాలనను కార్యకర్తలకు తెలియజేస్తామన్నారు. పక్క రాష్ట్రల నుండి వచ్చిన దుష్ట శక్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు తెలియచేయడానికే ఈ సభ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఎన్నికల సమరానికి వైయస్ఆర్‌సీపీ పూర్తిగా సిద్ధమైందన్నారు. ఈనెల 27నుంచి ఉత్తరాంధ్ర వేదికగా సీఎం జగన్ ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టనున్నారని, ఈ సందర్భంగా భీమిలిలో తొలి క్యాడర్ మీటింగ్ చేపట్టనున్నారని చెప్పారు. క్యాడర్ సమావేశాన్ని ఎన్నికల శంఖారావం సభగా అభివర్ణిస్తూ "సిద్ధం" అనే టైటిల్ పోస్టర్ ను మంత్రి బొత్స సత్యనారాయణ, వైయస్ ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ వైవీ సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. దాంతో పాటు "సిద్ధం"థీమ్ సాంగ్ కూడా విడుదల చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఎన్నికలలో భాగంగా 34 నియోజకవర్గాల కార్యకర్తలు, గృహ సారథులు ఈ శంఖారావంలో పాల్గొంటారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. 27న జరిగే సభలో ఈ నాలుగున్నర ఏళ్లల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేసిన పాలనను కార్యకర్తలకు తెలియ చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల తరుణంలో సీఎం జగన్ పై, ప్రభుత్వంపై పక్క రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి చేస్తున్న కుట్రలను కార్యకర్తలకు మిగతా 2లో



# ఓటు వేయడం మన భాధ్యత

### ఓటు హక్కు వినియోగం దేశానికి చేసే సేవ

### యువత వయో వృద్ధులను ఆదర్శంగా తీసుకోవాలి

### నూతన యువ ఓటర్లకు సన్మానం వారిని ప్రోత్సహించడానికే

### జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఓటు హక్కు వినియోగించు కుంటున్న వయోవృద్ధులను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం స్థానిక బాపూజీ కళామందిర్ లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ముఖ్య అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో నూతన ఓటర్లు పాల్గొన్నారు .ముందుగా వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఓటర్లు, అధికార్లు, సూర్యమహల్ జంక్షన్ నుండీ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ ఏడు రోడ్లకుడలి చేరుకొని మానవహారం నిర్వహించారు. అనంతరం బాపూజీ కళామందిర్ లో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతాలాపనతో ప్రారంభించి, భారత ఎన్నికల ప్రధాన అధికారి సందేశం తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో సుమారు 96కోట్ల మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకొని భాగస్వాములు కావాలన్నారు. స్వతంత్రం వచ్చిన వెంటనే మనకి ఓటు హక్కు వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేసేందుకు భవిష్యత్ భాద్యతను నిర్వహించి దేశానికి సేవ చేయాలని, ప్రతీ విద్యార్థి, యువత ఓటు హక్కు వినియోగించు కుంటున్న వయో వృద్ధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు ఓటర్ గా నమోదవ్వడంతో పాటు మన చుట్టు ప్రక్కల వారు ఓటర్ గా నమోదు అయ్యారో లేదా గ్రహించి వారు కుడా ఓటర్ గా నమోదు చేసుకొనేలా భాద్యత వహించి దేశానికి మంచి భవిష్యత్ ఉండేలా సేవ చేయాలన్నారు. ప్రతి రోజు ఓటరుగా నమోదు చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరికి తెలిపే భాద్యత మనపై ఉందన్నారు. గ్రామాలలో పోలింగ్ స్టేషన్ వద్ద బూత్ లెవెల్ అధికారులు ఉంటారని ఓటర్ నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటరుగా నమోదైన వారందరూ తమ ఓటు వినియోగం చుకుటారని చెప్పారు. ప్రతీ ఓటరు తమ ఓటు వినియోగించకపోతే చాలా ప్రభుత్వ ధనం వృధా ఆగుతుందన్నారు. జిల్లాలో 2357 మిగతా 2లో

## నేడు మద్యం దుకాణాలు బంద్



**విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్ :** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మద్యం దుకాణాలకు ప్రభుత్వం శెలవు ప్రకటించించింది. బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ కానున్నాయి. అలాగే మాంసం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. శనివారం మద్యం దుకాణాలు వైన్ షాపులు తిరిగి తెరచుకోనున్నాయి. దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే ను డ్రై డే గా పరిగణిస్తారు. కాగా శుక్రవారం మద్యం దుకాణాలు బంద్ కావడంతో గురువారం మధ్యాహ్నం నుండే దుకాణాల వద్ద రద్దీ నెలకొంది. రెండు బాటిళ్లు కొనే వారు నాలుగు బాటిళ్లను కొంటున్నారు.

## 12.40 లక్షల విలువచేసే పంచదార బస్తాలు పట్టివేత



**అనకాపల్లి జనవరి 25, మేజర్‌న్యూస్ :** చోడవరం నియోజకవర్గం బుచ్చయ్య పేట మండల కేంద్రంలో బెల్లం క్రషర్ తయారీ కేంద్రాలకు కర్ణాటక నుంచి గుట్టుచప్పుడు కాకుండా చేరుకున్న పంచదార బస్తాలు. ఈ బస్తాలు విలువ రూ.12.40 లక్షలు. ముందస్తు సమాచారంతో తాసిల్దార్ అరుణ చందు సిబ్బందితో పట్టుకొని కేసు నమోదు..




# ఎన్నికల శంఖారావానికి సంసిద్ధం

### నాయకులకు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేయనున్న సీఎం జగన్

### వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



**శ్రీకాకుళం, జనవరి 25, మేజర్‌న్యూస్:** వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజియన్ పరిధిలోని నాయ కులు, ప్రజాప్రతినిధులను రానున్న ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు ఈ నెల 27వ తేదీన భీమిలి నియోజకవ ర్గంలోని సంగివలసలో సభ నిర్వహించనున్నట్లు పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సభలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాల్గొని నాయకులు, ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేయడం ద్వారా మిగతా 2లో

# జగనన్న బాణం వైసీపీకే గుచ్చుకుంది..!

### అందుకే 175 నుంచి...దిగిపోతా అంటూ జగన్ గొంతు మార్చారు-అవినీతి తోటలో రోజా పూలు

### మంత్రి రోజాకు సవాల్ చేసిన తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి



**విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్ :** జగనన్న వదిలిన బాణం వైసీపీకే గుచ్చుకోవడం వల్ల 'వై నాట్ 175' నుంచి... సంతోషంగా దిగిపోతా అనే స్థాయికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిగిపోయారని తెలుగు దేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి తోటలో రోజా పువ్వులు విరబోస్తున్నాయని, మంత్రి రోజా అవినీతిని నగరి పార్టీ నేతలు, ప్రజలే చెబుతున్నారన్నారు. చైర్ పర్సన్ పదవి కోసం రోజా తన బినామీలతో రూ.40 లక్షలు స్వాహా చేశారని, ఒక దళిత మహిళ దగ్గర డబ్బులు తీసుకుంటారా? అని ప్రశ్నించారు. బురదలో వికసించిన రోజా ఎందుకు తన అవినీతిపై స్పందించడం లేదని నిలదీశారు.నగరి రమ్మని అంటోంది.. జబర్దస్ పొమ్మంది.. గంజి నుంచి బెంజి వరకు వెళ్ళింది" అని కోట్లాది రూపాయలు ఆర్ టాక్స్ ద్వారా మంత్రి రోజా సంపాదించారని అనిత అన్నారు. జే టాక్స్ కు అనుబంధం ఆర్‌టాక్స్‌ను రోజా వసూళ్లు చేశారని, నగరిలో ఐదు మండలాలను తమ కుటుంబ సభ్యులకు అప్ప జెప్పి.. డబ్బులు వసూళ్ళ మిగతా 2లో

## గ్రీన్ సిటీగా 'మహా' నగరం!

### అభివృద్ధి చేసేందుకు ఐఎఫ్‌సితో జీవీఎంసీ చర్చలు



**విశాఖపట్నం జనవరి 25, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగరాన్ని గ్రీన్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచ బ్యాంకుకు సంబంధించిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపినట్లు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ గురువారం పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.గత మూడు రోజులుగా ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధి కెల్విన్ మరియు బృంద సభ్యులు జివిఎంసికి సంబంధించి పలు ప్రాంతాలను సందర్శించిందని, ముందుగా నగర మేయర్ తో సమావేశం కాగా, విశాఖ నగర పచ్చదనానికి సహకరిస్తూ 2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవంలోగా ఒక మంచి ప్రణాళికా నివేదికను సమర్పించాలని నగర మేయర్ ఐ.ఎఫ్.సి. సభ్యులకు సూచించారు. అలాగే వివిధ సంస్థలతో జివిఎంసి అధికారులతో పాటు ఇతర ప్రభుత్వ అధికారులను, యూనివర్సిటీ ప్రొఫెసర్లను, ఎన్జీవోస్‌తో మిగతా 2లో

# నింగికెగసిన స్ఫూర్తి




### ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

### ఓటుహక్కు వినియోగించడం మన బాధ్యత : జెసి మయూర్ అశోక్

### ఉత్తమ అధికారులకు అవార్డులు

**విజయనగరంబ్యూరో జనవరి 25,మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవ స్ఫూర్తిని చాటిచెప్పేలా, ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు పట్టణంలో గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ర్యాలీలు, నినాదాలతో పుర వీధులు మారుమ్రోగాయి. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ముఖ్య అతిధిగా హాజరై, అయోధ్యా మైదానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ ష్యూర్ నినాదాన్ని మానవ హారంతో ప్రదర్శించారు. విద్యార్థులు విన్యాసాలు చేశారు. బెలూన్లు ఎగురవేసి స్ఫూర్తిని చాటారు. మైదానం చుట్టూ విద్యార్థులు జాతీయ పతాకాలతో మానవహారం నిర్వహించారు. పులివేషాలు, కోలాటం, విచిత్ర వేషాలు, డప్పుల చప్పుడుతో మైదానం హోరెత్తిపోయింది. అక్కడినుంచి భారీ ప్రదర్శన నిర్వహిస్తూ గురజాడ కళాక్షేత్రానికి చేరుకున్నారు.

**ఓటుహక్కు వినియోగించుకోవడం మన బాధ్యత**

ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతీ పౌరుని బాధ్యత అని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. గురజాడ కళాక్షేత్రంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివృద్ధికి ఓటు మూలస్థంభం లాంటిదని మిగతా 2లో


జిల్లా నీటి యాజమాన్య సంస్థ, శ్రీకాకుళం జిల్లా

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

ప్రగతి నివేదిక తే 21.12.2023 ది

Sri Shrikesh B Lathkar, I.A.S.,
District Collector & Chairman,
DWMA, Srikakulam

| | |
|---|---|
| పథకం ప్రారంభం నుండి జారీ చేసిన జాబ్ కార్డులు సంఖ్య (లక్షలలో) | 4.32 |
| ప్రస్తుతము పనికి హాజరైన జాబ్ కార్డులు సంఖ్య (లక్షలలో) | 3.85 |
| ప్రస్తుతము పనికి హాజరైన వేతనదారుల సంఖ్య (లక్షలలో) | 6.13 |
| పని కల్పించిన కుటుంబాల సంఖ్య (లక్షలలో) | 3.28 |
| పని కల్పించిన వేతనదారుల సంఖ్య (లక్షలలో) | 4.81 |
| సరాసరి పని కల్పించిన కుటుంబాల సంఖ్య | 50.41 |
| **లేబర్ బడ్జెట్** | |
| ఆమోదించబడిన లేబర్ బడ్జెట్ మార్చి 2024 వరకు (లక్షలలో) | 201.93 |
| కల్పించిన పనిదినాలు తేది 21.12.2023 వరకు (లక్షలలో) | 165.28 |
| లేబర్ బడ్జెట్ కు చేరువైన ప్రగతి శాతం తేది 28.11.2023 | 81.84 |
| వేతన రూపములో ఖర్చు కాబడిన మొత్తము (రూ. కోట్లలో) | 417.51 |
| సామాగ్రి రూపములో ఖర్చు చేయవలసిన మొత్తము (రూ. కోట్లలో) | 278.34 |
| నేటి వరకు చేసిన మొత్తం ఖర్చు (వేతనం సామాగ్రి కంటిన్జెంట్) (రూ. కోట్లలో) 557.39 హౌసింగ్ (90 రోజుల పని కల్పన) మంజూరైన ఇండ్ల సంఖ్య | 25277 |

పనిదినాల కల్పనలో రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానం.
వేతనము రూపేణా చెల్లింపు చేయుటలో రాష్ట్ర స్థాయిలో శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానం.

| | |
|---|---|
| అమృత్ సరోవర్ చెరువుల అభివృద్ధి : | |
| మంజూరైన పనులు | 86 |
| పనులు పూర్తి కాబడిన చెరువుల సంఖ్య | 86 |
| **ప్లాంటేషన్ ప్రోగ్రాం :** | |
| హార్టికల్చర్ ప్రోగ్రాం లో మంజూరైన విస్తీర్ణం (ఎకరాలలో) | 1106.20 |
| ఎవెన్యు ప్లాంటేషన్ (రోడ్లు మరియు కాలువ గట్ల వెంబడి ) మంజూరైన (కి.మీ.) | 75.03 |
| మునగ ప్లాంటేషన్ (ఎకరాలలో) | 83.14 |
| బ్లాక్ ప్లాంటేషన్ సంఖ్య (ఎకరాలలో) | 469.79 |
| ప్రభుత్వ స్థలములలో మొక్కల పెంపకము సంఖ్య | 118 |

శ్రీ జి.వి. చిట్టి రాజు
పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ

# సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, జనవరి25, మేజర్‌న్యూస్:**నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా జివిఎంసి మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె మూడవ జోన్ 16వ వార్డు పరిధిలోని ఇసుకతోట రామాలయం వద్ద సుమారు రూ.38.40 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, కాలువల నిర్మాణానికి పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, కార్పొరేటర్ మొల్లి లక్ష్మీ అప్పారావులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనే, ప్రధాన ధ్యేయంగా వైయస్సార్ ప్రభుత్వం పని చేస్తుందని నగరంలో ప్రజలకు అవసరమయ్యే కాలువలు, రోడ్లు నిర్మాణంతో పాటు నగర సుందరీకరణ కొరకు, పార్కుల అభివృద్ధి, ప్రజా సౌకర్యార్థమై ఆధునిక బస్ బే లు మొదలైన వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వార్డులో కార్పొరేటర్ సూచన మేరకు కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు.



## సీఎం జగన్ మీటింగ్‌కు భారీ ఏర్పాట్లు



తగరపువలస జనవరి 25 మేజర్ న్యూస్ ఈనెల 27న జరగబోయే సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజా శంకరావం బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు సంగివలస గ్రామం అక్రమాని వారి కల్లాలలో ఈ ఏర్పాటుకు ముమ్మరం చేశారు.ఈరోజు విశాఖ డీసీపీ1.కె.శ్రీనువాసురావు సభ ప్రాంగణాన్ని రూట్ మ్యాప్ ను పరిశీలిస్తూ ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు.సభకు హాజరయ్యే వి.ఐ.పి లకు,నాయకులకు ప్రజలకు ఎటువంటి ఆటంకాలు సంభవించకుండా చూడాలని సూచించారు. అనంతరం ఎలిప్యాడ్ స్థలాన్ని వాహనాలు పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.వీరుతో పాటు ట్రాఫిక్ మూడు మండలాల సీఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవానికి పద్మనాభం మండల కార్యాలయాలు ముస్తాబు



పద్మనాభం, జనవరి25,మేజర్ న్యూస్:మండలంలో ఈ నెల 26వ తేదీన జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు పద్మనాభం మండల కార్యాలయాలు, పలు గ్రామాలలో ఉన్న పాఠశాలలు ముస్తాబయ్యాయి. మూడు రంగుల జెండాలతో కార్యాలయాలను,పాఠశాలలను ఆకర్షణీయంగా అలంకరించారు. అలాగే జాతీయ జెండాలను సిద్ధం చేశారు.ఈ కార్యక్రమానికి నాయకులు, స ర్పంచలు, ఎంపిటీసీలు, అధికారులు తప్పక హాజరుకావాలని ఎండిఒ. ప్రభాకరరావు, తహాశీల్దారు వేణుగోపాలరావు కోరారు.

## బాక్స్ కల్వర్టు బ్రిడ్జిని ప్రారంభించిన నగర మేయర్



**విశాఖపట్నం, జనవరి25, మేజర్‌న్యూస్:** సంక్షేమము అభివృద్ధే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 5 వ జోన్ 43వ వార్డు పరిధిలోని అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు శ్రీనివాస్ నగర్ బ్రహ్మం గారి గుడి వద్ద జివిఎంసి నిధులతో సుమారు రూ.33.50 లక్షల వ్యయంతో నిర్మించిన బాక్స్ కల్వర్టు బ్రిడ్జిని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు జివిఎంసి కల్పించడమే ప్రథమ కర్తవ్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని ఆకర్షణీయమైన నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. వార్డులోని ప్రజలకు రోడ్లు, కాలువలు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, పార్కుల అభివృద్ధి లాంటి మౌలిక వసతులుతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు నిత్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సుమారు 33.50 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించామని తెలిపారు. అభివృద్ధితో పాటు ప్రతి పేదవానికి ఎన్నో సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వం అందిస్తుందని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి కస్తూరిబా గాంధీ రోడ్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన



భీమునిపట్నం, జనవరి 24, మేజర్ న్యూస్ : స్థానిక కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో రోడ్ సేఫ్టీ అనే అంశంపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్, జి . మహేశ్వర రావు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ట్రాఫిక్ పోలీసులను గౌరవిస్తూ ,వివేచనతో వాహనాలను వినియోగించడం మన కర్తవ్యం. రోడ్డుని దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ ఉన్నచోటనే దాటండి అని అన్నారు. న్యూఢిల్లీ స్కూల్ ఆఫ్ జర్నలిజం వైస్ చైర్మన్ ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడూ ఫుట్ పాత్ పైనే నడవండి. ఫుట్ పాత్ లేకపోతే రోడ్డుకు ఓ పక్క నుంచి నడవండి .రోడ్డుపై నడిచేటప్పుడు చదవడం గాని, ఆడడం గాని చేయకండి .లైట్ రంగుల్ని గమనించండి .ఎర్ర లైట్ వేసి ఉంటే ఆగండి , ఆకుపచ్చ రంగు లైట్ వేసి ఉంటే ముందుకు వెళ్ళండి అని చెప్పారు. సమగ్ర శిక్షా ఏ పీ సి పి .శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రయాణం అనేది ప్రగతికి చిహ్నం .మానవులుగా మనకు ప్రయాణం అనేది తప్పనిసరి. ప్రతీ ఒక్కరూ తమ పనులు త్వరగా చేయాలనే ఆలోచనతో ,తమ గమ్యానికి చేరుకోవడం కొరకు ఎక్కువగా వాహనాలను ఉపయోగిస్తున్నారు. దాని వల్ల కూడా కాలుష్యం పెరిగిపోతుంది. సాధ్యమైనంత వరకు కాలినడకన నడవండి. అది ఆరోగ్యానికి మంచిది.కాలుష్యం తగ్గించడానికి మన వంతు బాధ్యత నిర్వర్తించినవారము అవుతాము అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగా కుమారి, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం..



**మద్రిపాలెం, జనవరి25, మేజర్‌న్యూస్:** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా,, వి.శ్రీధర్ పట్నాయక్ పాల్గొని, మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిజాయితీగా సేవలందించే నాయకులను ఎన్నుకోవాలంటే ఓటు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటర్లే పట్టుకొమ్మలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులచే ఓటు హక్కు వినియోగించడం పట్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగ అధిపతి డా,, టి. సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిట్టిమిరెడ్డి వీరునాయుడు, ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా,,కే. దయానా, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి తాడి మనోహర్



ఆనందపురం,జనవరి 25 మేజన్ న్యూస్జనవరి 25 మేజర్ న్యూస్: మాజీ , గ్రేటర్ విశాఖ ఫ్లోర్ లీడర్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి తాడి మనోహర్ బుధవారం విశాఖ దస్పల్లా హొటల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా ఆనందపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల కార్యక్రమంలో మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర %శీ% లో కాంగ్రెస్ పార్టీనీ బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి వైఎస్ షర్మిల నాయకత్వం చాలా అవసరమని ఆమె అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైవాన్ని తీసుకొస్తామని అలాగే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే భీమిలి అసెంబ్లీ అభ్యర్థి బరిలో పోటీ చేస్తానని , భీమిలిలో కాంగ్రెస్ ని, పార్టీని అలాగే అధికారం దిశగా చేయడానికి నా సాయి శక్తుల శ్రమిస్తానని అలాగే, అవకాశం కల్పించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుంపా గోవింద్, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అవంతి ఇంజనీరింగ్ కాలేజీ లో ఘనంగా నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం




**తగరపువలస జనవరి 25, మేజర్‌న్యూస్:**భారత దేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటారు. ఓటరు దినోత్సవం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు ఓ పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సంఘానికి ప్రధాని మోడీ కూడా శుభాకాంక్షలు తెలిపారు.ఇప్పటికీ ఓటరు గుర్తింపు లేని వ్యక్తులకు కూడా జాతీయ ఓటరు దినోత్సవం ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.అలాగే ఓటరుగా నమోదు చేసుకోవాలని, మీ భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని, ఓటు యొక్క శక్తి ఎంతో ఉంటుందని ప్రిన్సిపాల్ %ణతీ%.బీ.మురళి కృష్ణ పేర్కొన్నారు.దత్తత తీసుకున్న చిప్పడ గ్రామం లో విద్యార్థులు అందరూ కలిసి రాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ %ణతీ.ూ%. చంద్ర శేఖర్ ,వైస్ ప్రిన్సిపాల్ ఏ అర్జున రావు ,ఎన్ఎస్ఎస్ విభాగం, అధిపతి %ం%. షరీఫ్ మరియు అధ్యాపకులు నిర్వ హించారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

**- భీమిలి తహసిల్దార్ రమేష్**



భీమునిపట్నం,జనవరి 25, మేజర్ న్యూస్ ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు తన ఓటును సద్వినియోగమచేసుకోవాలని భీమిలి తహసిల్దార్ రమేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎంపీడీ ఆఫీస్ ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు రమేష్, ఎంపీడీఓ మాట్లాడుతూ, ఓటు అత్యంత శక్తివంతమైందని, తద్వారా మన భవిష్యత్తును మనమే తీర్చిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఓటరు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కుండా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించి తనకు నచ్చిన అభ్యర్థిని గెలిపుచ్చుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే అది దుర్వినియోగం అవుతుందని, మనకు నచ్చని అభ్యర్థి గెలుపొందే అవకాశం ఉందన్నారు. తద్వారా మన ఆశలు, మన ఆశయాలు దెబ్బ తినే అవకాశం ఉందన్నారు. కనుక ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాల పైబడిన ఓటర్లను, ట్రాన్స్ జండర్ ఓటర్లను,పివిటిజి ఓటర్లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 18, 19 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లకు ఎపిక్ ఓటరు కార్డులను అందజేశారు. అనంతరం కలక్టరేట్ లో అందరిచేత మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఎమ్. ఈ. ఓ. శివ రాణి, సెక్రటరీ, గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఎన్. ఎన్. ఎస్. %×% అండ్ %××% యూనిట్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 న వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభం




పద్మనాభం, జనవరి25, మేజర్ న్యూస్:పద్మనాభం మండల కాంప్లెక్స్ ఆవరణలో తహాశీల్దారు కార్యాలయం ముందు లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన వై.ఎస్.ఆర్.చేయూత మహిళా మార్ట్ ఈనెల 28 న ప్రారంభం కానున్నట్లు ఎంపీపీ కె.రాంబాబు చెప్పారు. ఈ మేరకు వెలుగు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసారు. మండల మహిళా సమాఖ్య నిధులు సుమారు ఏబై లక్షల రూపాయల వ్యయంతో ఈ మహిళా మార్టును నిర్మించారు. కార్పోరేట్ మార్టులాగ దీనిని తయారు చేసారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు మార్టులో అమ్మకానికి సిద్ధం చేసారు.భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఈ మహిళా మార్ట్ ను ప్రారంభించనున్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలి

**60:40 శాతం నిష్పత్తిని సవరించాలి-నగరానికి చేరువగా స్థలాలు కేటాయించాలి**

**ఈ ఏడాది అక్రెడిటేషన్ లేనివారికి న్యాయం చేయాలి**

**విశాఖ అక్రెడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకార్యవర్గసమావేశం తీర్మానం**

విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్:జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలనివిశాఖ అక్రెడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్ అధ్యక్షతన సొసైటీ కార్యవర్గ సమావేశం గురువారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై కార్యవర్గ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే నగరానికి చేరువగా స్థలాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం ఇళ్ల స్థలాల జీవోలో పేర్కొన్న విధంగా 60:40 నిష్పత్తిని సవరించాలని కోరారు. ఇళ్ల స్థలాల కోసం లబ్ధిదారుల వాటాగా చెల్లించాల్సి మొత్తాన్ని వాయిదాల పద్ధతిలో చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించాలని కోరారు. అదేవిధంగా సొసైటీలో సభ్యులుగా ఉన్నవారిలో 250 మంది వరకూ 2023 సంవత్సరంలో అక్రెడిటేషన్ లేకపోవడం వల్ల ఇళ్ల స్థలాలకు అర్హత పొందలేక పోయారని వారికి కూడా న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుతం స్థల లబ్ది పొందేందుకు అర్హత పొందిన జర్నలిస్టులతో పాటూ ఈ 250 మందికీ ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరారు. కోవిడ్ సమయంలోనూ, ఇతర అనారోగ్య కారణాలు, ప్రమాదాల్లో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు కూడా మానవీయ కోణంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ అంశాలన్నింటినీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టి కి తీసుకొని వెళ్లాలని తీర్మానించారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలకు సంబంధించిన జిల్లాకమిటీలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులు అర్హులైన జర్నలిస్టులు అందరికీ మేలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా సొసైటీ నిరంతరం



కృషి చేస్తుందని పునరుద్ఘాటించారు. కార్యవర్గ సమావేశంలో సొసైటీ గౌరవాధ్యక్షులు జి.జనార్దనరావు, సొసైటీ సలహాదారు ధవళేశ్వరపు రవికుమార్, ఉపాధ్యక్షులు పరుశురాం, మురళి కృష్ణా రెడ్డి, కోశాధికారి శరత్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులు పి.ఎ.రావు, బొప్పన రమేష్, సంయుక్త కార్యదర్శులు అనురాధ, బి.శివప్రసాద్, చిట్టిబాబు, ప్రత్యేక ఆహ్వానితులు యర్రా నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కీర్తన్ , శ్రీనివాసరావు, లక్ష్మణరావు, విజయలక్ష్మి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కుళాయిల ఏర్పాటు పనులలో అలసత్వం వహిస్తే సహించేది లేదు.



పద్మనాభం, జనవరి25,మేజర్ న్యూస్: మండలంలో పలు గ్రామాలలో జల జీవన పథకం ఆధ్వర్యంలో జరగనున్న ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని ఎంపీపీ కె.రాంబాబు ఆర్.డబ్ల్యు. ఎస్. అధికారులను హెచ్చిరించారు.గురువారం మద్దిగ్రామంలో ఏర్పాటు చేయనున్న ఇంటింట కుళాయి పనులకు గురువారం ఆయన భూమి పూజ చేసారు. సుమారు పందొమ్మిది లక్షలతో ఇంటింటి కుళాయిలు వేస్తారని అన్నారు. మండలం మొత్తం మీద పదిరోజులలో ఈపనులు పూర్తి చేసి ప్రజలకు మంచినీటిని కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ పనులలో జాప్యం చేస్తే సహించేదిలేదని ఆయన ఘాటుగా హెచ్చిరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష, సమ్మడు, సత్యనారాయణ, కె.నారాయణరావు, అప్పలరాజు పాల్గొన్నారు.

## ఓటు హక్కు సద్వినియోగంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ



విశాఖపట్నం, జనవరి25, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కునుసద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు.భారతదేశ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను నిలబెడతామనీ, ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఉద్యోగులందరి చేత సిఎండి పృథ్వీతేజ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి చంద్రం, ఏ వి వి సూర్యప్రతాప్, సీజీఎం లు ఎం రామకృష్ణ, వి విజయలలిత, జె శ్రీనివాసరావు, బి రామచంద్రప్రసాద్, డి సుమన్ కళ్యాణి, అచ్చి రవికుమార్, పి శ్రీనివాస్, ఎస్ హరిబాబు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టెస్టు మ్యాచ్ కోసం రేపటి నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు

**ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి**



విశాఖపట్నం, జనవరి 25, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 2 నుంచి 6వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరగనున్న భారత్ %--% ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న 2వ అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ కోసం శుక్రవారం నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు ప్రారంభించనున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 6వ తేదీ వరకు పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ%--%వీడీసీఏ క్రికెట్ స్టేడియం, ఫిబ్రవరి 1వ తేదీ వరకు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో టికెట్లు విక్రయించనున్నట్లు తెలిపారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు టికెట్లు విక్రయించేలా ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా ఈ నెల 15వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయిస్తున్న విషయం తెలిసిందే.

ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉన్న టికెట్ల ధరల వివరాలు..

రోజుకు రూ.100సీజన్‌కు రూ.400

రోజుకు రూ.200సీజన్‌కు రూ.800 రోజుకు రూ.300సీజన్‌కు దంరూ.1,000 రోజుకు రూ.500సీజన్‌కు రూ.1,500 రోజుక2,85మంది క్లబ్ క్రీడాకారులకు ఉచిత ఎంట్రీ.. రాష్ట్రంలో రోజుకు 2,850 మంది క్రికెట్ క్లబ్ క్రీడాకారులన చొప్పున ఐదు రోజులకు 14,250 మందికి ఉచిత ఎంట్రీ ఇవ్వనున్నాము. రోజుకు 2 వేల మంది విద్యార్థులకు ఉచిత ఎంట్రీ.. రోజుకు 2 వేల మంది చొప్పున ఐదు రోజులకు 10,000 మంది విద్యార్థులకు ఉచిత ఎంట్రీ ఇస్తాము. అయితే విద్యార్థులు ఐడీ కార్డులు తప్పనిసరిగా తీసుకరావాలి. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తక్కువ ధరలు.. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా లోయర్ పెవిలియన్ సీజన్ టికెట్లను విశాఖపట్నంలో కేవలం రూ. 1500లకు అందుబాటులో ఉంచినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి తెలిపారు

## పరవాడలో ఘనంగా ఒటర్ల దినోత్సవం



పరవాడ, జనవరి 25 ,మజర్ న్యూస్:ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి ఓటు ఎంతో విలువైందని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని రాజ్యాంగానికి విలువ ఇవ్వాలని తాసిల్దార్ కనకారావు అన్నారు .గురువారం పరవాడలో ఓటర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరవాడలో సీనియర్ ఓటర్లను సత్కరించారు ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు .అనంతరం పలువురుతో ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు,వీఆర్వో వెంకటేశ్వరరావు, పలువురు బి ఎల్ వో లు సచివాలయ సిబ్బంది, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

